నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం
12 మార్చి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



# మైనర్లకు వాహనాలు ఇస్తే తండ్రులకు జైలు

- కఠినతరమైన చట్టాలు
- తండ్రులకు శిక్ష విధించిన కోర్టు

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మైనర్ డ్రైవింగ్ వారికి మాత్రమే కాదు, ఎదుటి వారికి కూడా అత్యంత ప్రమాదకరం. గతంలో లాగ డ్రైవింగ్ చేస్తూ చిక్కితే జరిమానాలతో సరిపెట్టడం లేదు. వారి వాహనాలు స్వాధీనం చేసుకోవడంతో పాటు, డ్రైవర్లుగా ఉన్న మైనర్లు వీరికి వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులు యజమానులపై కోట్లు కేసులు దాకలు చేస్తున్నారు. మన పక్క రాష్ట్రం నాంపల్లిలో 9 వ మెట్రోపాలిటన్ ఒకే రోజు పదిమంది తండ్రులకు ఒకరోజు చొప్పున జైలు శిక్ష వేధించారు. అలాగే ఒక మైనర్ కు ఒకరోజు శిక్ష విధించి జువైనల్ హెూమ్ కు తరలించటం జరిగింది. ట్రాఫిక్ పోలీసులు ఉల్లంఘుల్లు ప్రధానంగా మూడు కేటగిరీలుగా విభజించారు. అవి ఒకటి వాహనం నడిపే వ్యక్తికి ముప్పు కలిగించేది, రెండు ఎదుటివారికి ముప్పుగా మారేది, మూడు వాహన చదగుడితోపాటు ఎదుటి వ్యక్తికి ముప్పులు తెచ్చిపెట్టేది.

మైనర్ డ్రైవింగ్ మూడో క్యాటగిరీకి వస్తుందని ట్రాఫిక్ పోలీసులు చెప్తున్నారు. ఇది అత్యంత ప్రమాదకరం ఇది వాహన నడిపే వ్యక్తితో పాటు ఎదుటి వ్యక్తి కూడా తీవ్ర నష్టం కలిగి అవకాశాలు ఉన్నాయన్నారు. భారతీయ మోటారు వాహనాలు చట్టం ప్రకారం 16 ఏళ్ల లోపు వయసు వారు ఎటువంటి మోటార్ వాహనాలు నడిపే అవకాశం లేదు. 16 ఏళ్లు నిండిన వారు గేర్లు లేని వాహనాలు నడపవచ్చు. 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే గెస్ట్ తో కూడిన మోటార్ వాహనాలు నడపటానికి అర్హులు. ఈ చట్టం ప్రకారం మైనర్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేని వ్యక్తికి వాహనం ఇచ్చిన వారు కూడా శిక్షార్హులే.



## దుష్ప్రచారాల్లో జగన్, వైకాపాకు
# ఆస్కార్ అవార్డులు ఇవ్వాలి

- విద్యా ప్రమాణాలు నాశనం చేసి, ఫీజులు ఎగ్గొట్టి దొంగ ధర్నాలా?
- విద్యా వ్యస్థపై చర్చలో అసెంబ్లీ వేదికగా జగన్‌పై ధ్వజమెత్తిన చీఫ్ విప్ జీవీ

**వినుకొండ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో తప్పుడు, దుష్ప్రచారాల్లో జగన్, వైకాపాకు ఆస్కార్ అవార్డులు ఇవ్వాలంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. నాడు బాబాయిని హత్య చేసి పక్కవాళ్ల పైకి తోసేసే ప్రయత్నం చేశారని, అదే రీతిలో 5ఏళ్లూ విద్యా ప్రమాణాలు నాశనం చేసి. ఫీజులు ఎగ్గొట్టి, ఇప్పుడు ధర్నాలు చేస్తామంటున్నారని వైకాపా, జగన్ తీరుని తూర్పారా బట్టారు. గురువును దైవంగా భావించే సమాజంలో టీచర్లను మద్యం షాపులు, మరుగుదొడ్ల వద్ద కాపలా పెట్టి మళ్లీ ఏం మొహం పెట్టుకుని మాట్లాతున్నారో అర్థం కావడం లేద ని ఎద్దేవా చేశారు. మంగళనారం అసెంబ్లీలో విద్యావ్యవస్థపై చర్చ సందర్భంగా వైకాపా, జగన్ తీరుపై విరుచుకు పడ్డారు చీఫ్‌విప్ జీవీ. నాడు-నేడు పేరు చెప్పిన రంగులు వేసుకోవడం తప్ప జగన్ చేసిందేమీ లేదన్నారు. 2018 వరకు దేశంలోనే 3వ స్థానంలో ఉన్న విద్యా ప్రమాణాలు 2024నాటికి పాతాళానికి పడిపోవడం, అసర్ నివేదికలే సాక్ష్యమన్నారు. జగన్ విధానాల దెబ్బకి 2.43లక్షల మంది డ్రాపౌట్ అయ్యారని, 12లక్షలమంది ప్రభుత్వబడులు వదిలేసి ప్రైవేటులో చేరారని ఆవేదన వ్యక్తం చేశారు. 8వ తరగతి విద్యార్థి కనీసం 2వ తరగతి పాఠాలు చదవలేని దుస్థితి తెచ్చిన వారికి చదువు విలువ తెలుసా అని ప్రశ్నించారు. 117జీవోతో వేలాదిబడులు మూసేయించారని, ఎయిడెడ్ పాఠశాలలకు ఉరి బిగించారని వాపోయారు. 40లక్షల మంది అమ్మఒడి ఎగ్గొట్టారని, కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం పథకం కోసం 9వేల 407 కోట్లు ఇచ్చామన్నారు. 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ, జీవో 117 రద్దు చేసినందుకు టీచర్లు ధన్యవాదాలు తెలుపుతున్నారన్నారు. జగన్ మధ్యాహ్న భోజన పథకం బిల్లులు కూడా ఇవ్వకుండా ఏడిపించారని, జూనియర్ కాలే జీల్లో మొత్తానికి ఆ పథకమే మూసివేశారన్నారు. పుస్తకాలు ఇవ్వడం ఆపేశారని గుర్తు చేశారు. ఆ బకాయిలు కూటమిప్రభుత్వం కడుతోందన్నా రు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, విద్యార్థులకు కాస్మోటిక్స్ ఛార్జీలు జగన్ ప్రభుత్వం మిగతా 3వ పేజీలో



# గుంటూరు రిజిస్ట్రార్ కార్యాలయంలో భారీ దోపిడీ

మధ్యవర్తులదే హవా...
- వసూలు కోసం ప్రత్యేకంగా వసూలు రాజాలు...
- అడిగినంత ఇచ్చుకో.. కోరుకున్న స్థలాలు రిజిస్ట్రేషన్ చేయించుకో..
- అధికారుల ఆదాయం రోజుకు రూ. లక్షకు పై మాటే
- పక్కనే ఉన్నా పట్టించుకోని జిల్లా రిజిస్ట్రార్
- గోడ పక్కనే విజిలెన్స్ కార్యాలయమున్నా.. చర్యలు శున్య మన్నా..
- మరోపక్క జిల్లా కలెక్టర్ కార్యాలయం..
- ఇంత జరుగుతున్నా చోద్యం చూస్తున్న డిఐజి, ఐజీలు
- కూతవేటు దూరంలోని ఏసీబీ కార్యాలయం...
- అయినా ఆగని అవినీతి...
- అందరికీ పంచుతున్నామంటున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అధికారులు ...

**గుంటూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** గుంటూరు లోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి వేళ్లునుకునిపోయింది. తిలాపాపం తలా పిడికెడు.. అన్న తందానా, గుంటూరు ఆర్వో కార్యాలయంలో వసూలు చేసే అవినీతి సొమ్ము అంతా కొన్ని శాఖలకు ప్రతి నెల నజరానాగా పంపుతున్నట్లుగా గుంటూరు జిల్లా రిజిస్టర్ కార్యాలయంలో బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో ఎక్కడ అవినీతి ఆనవాళ్లు కనిపించిన పరిగెత్తుకుంటూ వెళ్లే విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ అధికారులు, అలాగే జిల్లా రిజిస్టర్ తో పాటు డి ఐ జి, ఐజీలు జిల్లా కేంద్రంగా తమ కార్యాలయం సమీపంలో జరుగుతున్న అవినీతి దందాను ప్రశ్నించే పరిస్థితి కనిపించడం లేదు.లక్షల్లో జీతాలు తీసుకునే రిజిస్టర్ కార్యాలయం అధికారులు ఫీజు టు ఫీజు అనే పేరుతో ప్రతి రిజిస్ట్రేషన్ నుంచి అడ్డగోలుగా వసూళ్లకు పాల్పడుతుండడం విశేషం. అవినీతిపై మాకు ఇన్ఫర్మేషన్ల, కాదు కాదు ప్రభుత్వానికి ఫిర్యాదు చేయండి, అంతవరకు ఎందుకు జిల్లా రిజిస్టార్ కు ఫిర్యాదు చేయండి, లేకుంటే డీఐజీకి ప్రేయర్ చేయండి అని ఏసీబీ మొదలుకొని ప్రభుత్వము, విజిలెన్స్ మిగతా 3వ పేజీలో

# రాజకీయ ముసుగులో నేరాలు చేస్తే ఊరుకోం.. తాటతీస్తా

## అటువంటి వాళ్లు రాష్ట్రం విడిచి పోవాల్సిందే
## అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరిక

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్రంలో రౌడీయిజానికి తావు లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. అలా చేయాలనుకున్న వారు రాష్ట్రం నుంచి పారిపోవలసిందేనన్నారు. అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీఎం ఈ రోజు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పార్టీ కార్యాలయాలపై దాడులు ఎప్పుడూ దాడులు జరగలేదన్నారు. కానీ కేవలం వైసీపీ ప్రభుత్వంలో జరిగాయని చెప్పారు. శాంతిభద్రతల సమస్యలు సృష్టిస్తే మాత్రం ఉపేక్షింబోమని హెచ్చరించారు. గంజాయిపై ఉక్కుపాదాన్ని మోపేందుకు ఈగల్?వ్యవస్థను తీసుకొచ్చామన్నారు. గంజాయి, డ్రగ్స్‌పై యుద్ధం చేస్తున్నాం.. ఆపేదే లేదన్నారు. సరిహద్దుల నుంచి రాకుండా చర్యలు చేపడుతున్నామని అన్నారు. గడచిన ఐదేళ్లలో గంజాయి, డ్రగ్స్?పై ఎప్పుడైనా చర్చించారా అని ప్రశ్నించారు. తన జీవితంలో మిగతా 3వ పేజీలో



## అమెరికాలో ఇంటర్న్‌షిప్‌కు విజ్ఞాన్ ఫార్మసీ విద్యార్థులు



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు అమెరికాలోని ప్రముఖ అడ్వాన్స్డ్ ఫార్మసీ హాస్పిటల్స్‌లలో ఇంటర్న్‌షిప్‌కు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో ఫార్మా%-%డీకు చెందిన 6వ సంవత్సరం విద్యార్థులు ఎస్‌కే. దెహనాజ్, ముషీర అనే ఇద్దరు విద్యార్థులు అమెరికాలోని ప్రముఖ హాస్పిటల్స్‌లలో 4 వారాల అడ్వాన్స్డ్ ఫార్మసీ ప్రాక్టీస్ ఎక్సిపెరిమెంటల్ ట్రైనింగ్ ఇంటర్న్‌షిప్‌కు ఎంపికయ్యారని తెలియజేసారు. అంతేకాకుండా ఈ ఇద్దరు విద్యార్థులు వచ్చే మార్చి 21 నుంచి 24వరకు టెన్నెస్సెలోని నాష్‌విల్లేలో అమెరికన్ ఫార్మాసిస్ట్స్ అసోసియేషన్ ఆన్యుల్ కన్వెషన్, ఏప్రిల్ 4వ తేదీ నుంచి ఓహియోలోని యూనివర్సిటీ ఆఫ్ ఫిండ్లేలో జరగనున్న ఫార్మా-డీ సింపోసిజమ్ ఫర్ స్కాలర్‌షిప్ అండ్ క్రియేటివిటీ కాన్ఫరెన్స్‌లో రెండు రీసెర్చ్ పేపర్లు ప్రచురించడానికి వీరికి అనుమతి లభించిందని వెల్లడించారు. అమెరికాలో ఇంటర్న్‌షిప్‌తో పాటు రీసెర్చ్ పేపర్లు ప్రజెంట్ చేయడానికి ఎంపికైన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు అభినందించారు.

## రెండు గ్రామాల్లో పొలం పిలుస్తుంది



**ముప్పాళ్ళ,మేజర్ న్యూస్ :** మండలం లోని తొండపి, రుద్రవరం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఓ అరుణ మాట్లాడుతూ రైతులందరూ గుర్తింపు సంఖ్య కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, 11 అంకెల గుర్తింపు సంఖ్య వస్తుందన్నారు. దీని కొరకు ఆధార, సర్వే నెంబర్, ఫోన్ కావాలని తెలియచేసారు. గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొనడం జరిగింది.

## రైతులకు సాగునీటిని అందించాలి

**జిల్లా టిడిపి రైతు నాయకుడు పాములపాటి శ్రీనివాస్**

**మేడికొండూరు, మేజర్ న్యూస్ :** రైతులకు సాగునీటిని అందించి వారిని ఆదుకోవాలని గుంటూరు జిల్లా టిడిపి రైతు నాయకుడు పాములపాటి శ్రీనివాస్ ధ్వజమెత్తారు.మండల పరిధిలోని పేరేచర్ల లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖ అధికారులు సత్తెనపల్లి కి ఎగువన ఉన్న పవర్ ప్లాంట్స్‌కు నీటిని అందిస్తూ, వారి సేవలో తరిస్తూ రైతన్నలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. మండల పరిధిలోని బండారుపల్లి మేజర్, వంకాయలపాడు మేజర్ కాలువలకు గత రెండు వారాల నుంచి సాగునీరు రావడంలేదని దీనివల్ల రైతులు తీవ్ర ఆందోళనలకు గురి అవు తున్నారన్నారు.ముఖ్యంగా మిర్చి పంట దిగుబడి సమయానికి ఇరిగేషన్ అధికారులు సాగునీటిని నిలుపు చేయడం దురదృష్టకరమన్నారు. సాగునీరు లేకపోవడం వల్ల. పంటలు ఎండిపోతున్నాయన్నారు. రైతుల గోడు పట్టించుకోకుండా సత్తెనపల్లికి ఎగువన ఉన్న మూడు పవర్ ప్లాంట్లకు నీటిని తరలిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతుల గోడు పట్టించుకోని ఈ నెలాఖరుకైన సాగునీటిని పంట పొలాలకు అందించి వారిని కాపాడాలని ఆయన కోరారు.

# మహిళ ఆర్థిక శక్తిగా ఎదగాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మహిళల ఆర్థిక ప్రగతి, స్వావలంబన సాధించినప్పుడే కుటుంబం, తద్వారా రాష్ట్రం బాగుంటుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నిర్వీర్యమైన డ్వాక్రా సంఘాలకు పూర్వ వైభవం తెచ్చే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గత ఐదేళ్లలో సున్నా వడ్డీ రుణాల పరిమితి రూ. 3 లక్షలు మాత్రమేనని ప్రస్తుతం రూ. 5 లక్షలకు పెంచినట్లు చెప్పారు. దీని కోసం 2024-25 బడ్జెట్ లోనే సున్నా వడ్డీ పథకానికి రూ. 1,250 కోట్లు కేటాయించామన్నారు. అర్బన్‌లో అమలుకు రూ.300 కోట్లు, రూరల్ ప్రాంతాల్లో రూ. 950 కోట్లు ప్రతిపాదించారని వెల్లడించారు. డ్వాక్రాలోని ఎస్సీ, ఎస్టీ మహిళల కోసం ఒక్కో సభ్యురాలికి రూ. 50 వేల నుంచి రూ. 5 లక్షల వరకూ వడ్డీ లేని రుణాలు ఇచ్చేందుకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ వడ్డీ రాయితీ రుణాలను త్వరలో రూ. 10 లక్షలకు పెంచనున్నట్లు వెల్లడించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేసేందుకు 35 శాతం నుంచి 45 శాతం వడ్డీ రాయితీ ఇస్తామని, ఎన్నికల హామీల్లో భాగంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అంగన్ వాడీలు,



ఆశ వర్కర్లకు గ్రాట్యుటీ చెల్లించనుండటం శుభపరిణామమని పేర్కొన్నారు. దీని కోసం బడ్జెట్ లో రూ. 60 కోట్లు కేటాయించారన్నారు. గత ప్రభుత్వంలో మహిళల పేరిట ఇళ్ల పట్టాలని చెప్పి మోసం చేశారని, ఓటీఎస్ పేరిట రూ.10 వేలు నుంచి రూ.30 వేలు వసూలు చేశారని తెలిపారు. 2025 -26 బడ్జెట్ లో మహిళా శిశు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం రూ.4332 కోట్లు కేటాయించి చిత్తశుద్ధి చాటుకుందని చెప్పారు.

**తల్లిని, చెల్లిని గెంటేసిన జగన్‌కు అక్క, చెల్లి అనే అర్హతెక్కడిది ?**

పెళ్లి కానుకల రద్దు, కఠిన నిబంధనల వల్ల పేదింటి ఆడపిల్లలకు తీరని నష్టం చేశారని ఎమ్మెల్యే నసీర్ మండిపడ్డారు. తల్లిని, చెల్లిని మోసం చేసిన వ్యక్తికి అక్క, చెల్లిమ్మ అనే అర్హత లేదని మండిపడ్డారు. అంగన్వాడీల జీతాలు చంద్రన్న రూ.6,300 పెంచగా జగన్ పెంచింది కేవలం రూ.1000 మాత్రమే పెంచారని గుర్తు చేశారు.

- స్వావలంబన, సాధికారతే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- జగన్ హయాంలో మహిళలకు అడుగడుగునా దగా
- అంగన్వాడీలు, ఆశాల గ్రాట్యుటీ ఇవ్వడం చంద్రబాబు ఘనత
- డ్వాక్రా సంఘాలకు విరివిగా రుణాల మంజూరు
- మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేలా చర్యలు
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

జాతీయ స్థాయిలో మహిళలపై నేరాల రేటు 66.4 శాతం కాగా, ఏపీలో జగన్ పాలనలో మాత్రం 96.2 శాతం నమోదయ్యాయని, దీనంతటికి కారణం నాసిరకం మద్యం, గంజాయి, డ్రగ్స్ అని విమర్శించారు. 10 వేల కోట్ల పొదుపు సొమ్ము, రూ.2100 కోట్ల అభయహస్తం నిధులు దోచేసిన జగన్ రెడ్డికి డ్వాక్రా వ్యవస్థ గురించి మాట్లాడే కనీస అర్హత ఉందా? అని ప్రశ్నించారు. అమ్మఒడికి రూ.13 వేలు ఇచ్చి నాన్నబుడ్డిలో రూ.70 వేలు పోశారన్నారు. తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ తీసేశారని, గిరిజన గర్భిణుల వసతి గృహాలను నిర్వీర్యం చేశారని, దిశ పేరిట డ్రామాలాడారని మండిపడ్డారు.

# అమరావతి రాజధాని నిర్మాణానికి అయ్యే ఖర్చు రూ.64,721.48 కోట్లు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీ రాజధాని అమరావతిని ఈ ఐదేళ్లలోనే పూర్తి చేయాలని భావిస్తున్న కూటమి సర్కార్ వేగంగా అడుగులేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే గతంలో ఇచ్చిన అనుమతులు, టెండర్లను సవరించి కొత్తగా నిర్ణయాలు తీసుకుంటోంది. దీంతో అమరావతి నిర్మాణంపై క్రమంగా క్లారిటీ వస్తోంది. ఇవాళ అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి అడిగిన ప్రశ్నకు మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ ఇచ్చిన సమాధానంతో అమరావతిపై ఫుల్ క్లారిటీ ఇచ్చారు. అమరావతి రాజధాని నిర్మాణానికి అయ్యే ఖర్చు రూ.64,721.48 కోట్లుగా తేల్చినట్లు మంత్రి నారాయణ అసెంబ్లీలో ప్రకటించారు. మూడేళ్లలో అంటే 2028నాటికి అమరావతి రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్(ఏజీసీ)లో ఇళ్లు,భవన నిర్మాణాలు, ట్రంక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఎల్పీఎస్ మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రూ.64,721.48 కోట్లు ఖర్చవుతుందని ఆయన తెలిపారు. ఈ నిధుల్ని వివిధ రూపాల్లో సేకరించి అమరావతి నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. బహుళ పక్ష ఏజెన్సీలు,బ్యాంకుల నుండి లోన్ లు,కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంటులను పొందడం ద్వారా నిధుల సేకరణ చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. అలాగే రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లను



దశల వారీగా మూడేళ్లలో అప్పగించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 2019-24 మధ్య విధానపరమైన అనిశ్చితుల కారణంగా ఈ ప్రక్రియలో జాప్యం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మీద నమ్మకంతో 58 రోజుల్లోనే 34 వేల ఎకరాలు రైతులు ప్రభుత్వానికి ఇచ్చారని, తెలిపారు. అమరావతి నిర్మాణానికి 30 వేల ఎకరాలు కావాలని జగన్ ఇదే అసెంబ్లీ సాక్షిగా చెప్పారని మంత్రి గుర్తుచేశారు.ప్రభుత్వం మారగానే ప్లేటు ఫిరాయించి మూడు ముక్కలాట ఆడి ఎక్కడా రాజధాని చేయలేదన్నారు. గత ఐదేళ్లలో రాజధాని కి భూములిచ్చిన రైతులను నానా ఇబ్బందులు పెట్టారన్నారు. ప్రపంచంలో టాప్ 5లో ఒకటిగా అమరావతి ఉండాలని సీఎం చంద్రబాబు రాజధానిని డిజైన్ చేసారన్నారు. కానీ శాడిజంతో, కక్ష సాధింపుతో ఆర్ -5 జోన్ చేసి 50వేల మందికి ఒక సెంట్ భూమి ఇచ్చారన్నారు. వారికి కూడా ప్రత్యామ్నాయాలు ఆలోచిస్తున్నామన్నారు. వారికి తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. రాజధానికి వరల్డ్ బ్యాంకు,ఏడీబీ బ్యాంకు కలిపి రూ.13,400 కోట్ల రుణం ఇస్తున్నాయని మంత్రి తెలిపారు. %ఖఖీఔ% బ్యాంకు 5 వేల కోట్లు లోన్ ఇస్తుందని, హడ్కో నుంచి 11000 కోట్లు రుణం రెండు మూడు రోజుల్లో వస్తుందని మంత్రి వెల్లడించారు. కేంద్రం గ్రాంట్ కింద 1560 కోట్లు ఇస్తుందన్నారు. భూములు అమ్మడం ద్వారా,అలాగే జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ లో తక్కువ వడ్డీకి రుణాలు తీసుకోవడం ద్వారా మిగిలిన నిధులు సమీకరిస్తామన్నారు. అమరావతిలో 106 ప్రభుత్వ,ప్రభుత్వేతర రంగ సంస్థలు తమ కార్యాలయాలు ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. అమరావతిలో మెయిన్ రోడ్లు 165 అడుగులు,185 అడుగులతో రెండేళ్లలో పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఎల్పీఎస్ రోడ్లు మూడేళ్లలో పూర్తి చేస్తామన్నారు. సగానికి పైగా నిర్మాణం జరిగిన అధికారుల భవనాలు ఏడాదిన్నరలో, మిగతావి రెండేళ్లు, అసెంబ్లీ, సెక్రటేరియట్,హైకోర్టు నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తి చేస్తామన్నారు. 2014-19 మధ్యలో అమరావతిలో 131 సంస్థలకు 1277 ఎకరాలు కేటాయించామని, గత ఐదేళ్లలో జరిగిన పరిణామాలతో కొన్ని సంస్థలు వెనక్కి వెళ్లిపోయాయని మంత్రి నారాయణ తెలిపారు.

# నగరంలో రోడ్ల ఆక్రమణలకు చర్యలు షురూ : కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు మేజర్ న్యూస్:** గుంటూరు నగరంలోని శంకర్ విలాస్ ఆర్‌ఓబి పనులు ప్రారంభ దృష్ట్యా ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ప్రజా సౌకర్యార్థం హిందూ కాలేజి జంక్షన్ నుండి నగరంపాలెం, పట్టాభిపురం మెయిన్ రోడ్, స్తంభాలగరువు, గుజ్జనగుండ్ల జంక్షన్ వరకు రోడ్, డ్రైన్ ఆక్రమణల తొలగింపు చేపట్టామని, ఆక్రమణలు పునరావృతం కాకుండా నిరంతరం పట్టణ ప్రణాళిక అధికారులు పర్యవేక్షణ చేస్తారని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక అధికారులు, కార్యదర్శులు మంగళవారం ఆక్రమణల తొలగింపు చేపట్టారు.ఈ సందర్భంగా



కమిషనర్ మాట్లాడుతూ త్వరలో శంకర్ విలాస్ ఆర్‌ఓబి నిర్మాణ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో నగరంపాలెం రోడ్ ప్రధాన ప్రత్యామ్నాయ రహదారి కానున్నదన్నారు. సదరు రోడ్, డ్రైన్ల మీద ఆక్రమణల వలన ట్రాఫిక్ సమస్యలు ఎదురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని ఈ నెల 6వ తేదీనే పత్రికాముఖంగా, నేరుగాను వారికి తెలిపామన్నారు. కొందరు తొలగించు కున్నారని, తొలగించుకోని వాటిని మంగళవారం ఒకవైపు తొలగిస్తున్నామని, బుధవారం మరో వైపు కూడా తొలగిస్తామని తెలిపారు. ఆక్రమణల తొలగింపు నిరంతర ప్రక్రియగా చేపట్టాలని పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టం చేశామన్నారు. ప్రజా సౌకర్యార్థం ఆక్రమణదారులు నగరపాలక సంస్థకు సహకరించి, ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని కోరారు.

# పరిష్కారం కానీ సమస్యలకు సూచనలు కోరుతూ ఆహ్వానం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఇఆర్ఓ, డిఇఓ లేదా సిఇఒ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం ఏప్రిల్ 30, 2025 నాటికి అన్ని జాతీయ రాష్ట్ర రాజకీయ పార్టీల నుండి సూచనలను ఆహ్వానించింది. ఈరోజు రాజకీయ పార్టీలకు జారీ చేసిన వ్యక్తిగత లేఖలో ఎన్నికల ప్రక్రియలను మరింత బలోపేతం చేయడానికి, పరస్పరం అనుకూల రీతిలో పార్టీ అధ్యక్షులు /పార్టీ సీనియర్ సభ్యులతో సమావేశం కూడా నిర్వహించాలని కమిషన్ భావించింది. అంతకుముందు, గత వారం జరిగిన ఈసీఐ సమావేశంలో, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్ని రాష్ట్రాలు/కేంద్ర పాలిత

## రాజకీయ పార్టీల సూచనలు కోరిన ఎన్నికల కమిషన్

ప్రాంతాల సీఈఓలు, డి ఈ జి లు , ఇఆర్వోలను రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలను నిర్వహించాలని. అటువంటి సమావేశాలలో వచ్చిన సూచనలను ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాల ప్రకారం పరిష్కరించుకోవాలని మరియు తీసుకున్న చర్యల నివేదికను మార్చి 31, 2025 నాటికి కమిషనకు సమర్పించాలని ఆదేశించారు. ఈ అవకాశాన్ని రాజకీయ పార్టీల ఉపయోగించు కోవాలని కూడా కమిషన్ కోరింది. రాజ్యాంగం మరియు ఎన్నికల ప్రక్రియల యొక్క అన్ని అంశాలను కవర్ చేసే చట్టబద్ధమైన చట్టం ప్రకారం కమిషన్ గుర్తించిన 28 అంశాల లో రాజకీయ పార్టీలు కీలకమైన అంశం. కమిషన్ రాజకీయ పార్టీలకు రాసిన లేఖలో, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 & 1951బీ ఓటర్ల నమోదు నియమాలు, 1960బీ ఎన్నికల నియమాల నిర్వహణ, 1961బీ గౌరవనీయ సుప్రీంకోర్టు ఆదేశాలు , సూచనలు, భారత ఎన్నికల కమిషన్ ఎప్పటికప్పుడు జారీ చేసిన మాన్యువల్లు మరియు హ్యాండ్ బుక్కు (ఇ సి) వెబ్ సైట్లో అందుబాటులో ఉన్నాయి). స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలు నిర్వహించడానికి వికేంద్రీకృత, బలమైన , పారదర్శక చట్టపరమైన చట్టాన్ని ఏర్పాటు చేశాయని డైరెక్టర్ భారత ఎన్నికల కమిషన్ అనుజ్ చందక్ పేర్కొంది.

# గుంటూరు రిజిస్ట్రార్ కార్యాలయంలో భారీ దోపిడీ...

(మొదటి పేజీ తరువాయి)

నెంబర్స్ మెంట్ శాఖ, జిల్లా రిజిస్ట్రార్, రిజిస్ట్రేషన్ శాఖ డిఐ జి, ఐ జి ఇలా ప్రతి ఒక్కరూ ఫోన్ నెంబర్లు ఇచ్చి ప్రచారం చేసుకోవడం మినహాయిస్తే చర్యలు తీసుకునే నాథుడు కనిపించడం లేదు గుంటూరు జిల్లాలో. గుంటూరు కలెక్టర్ కాంపౌండ్ పక్కనే ఉన్న జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో, జిల్లా ఆర్.ఓ కార్యాలయంలో ఒకరికి ఇద్దరు పోటీపడి చేసే రిజిస్ట్రేషన్ సంబంధించి జరుగుతున్న అవినీతిపై ఏ ఒక్కరు నోరు మెదపక పోవడం అధికారుల అవినీతికి తార్కాణంగా నిలుస్తుంది. అధికారుల అడ్డగోలు తనానికి ఇదొక నిదర్శనం. అధికారుల దాన దాహానికి జిల్లాలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాలు వేదికగా నిలుస్తున్నాయి. ఇక్కడ మామూళ్ల భాగోతం చూస్తే ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంత బహిరంగంగా... నిస్సిగ్గుగా లంచాలు తీసుకుంటారా అని రిజిస్ట్రేషన్ కోసం వెళ్లిన మిగిలిన శాఖల అధికారులు ఆశ్చర్యపోవడం ఇక్కడ కొసమెరుపు. లంచాలను చట్టబద్ధత కల్పించిన సబ్ రిజిస్టర్ కార్యాలయాలు, అందులోని సబ్ రిజిస్ట్రార్ లు, బ్రోకర్లు చెప్పిందే చట్టం, చేసిందే రిజిస్ట్రేషన్, కాదంటే గుంటూరు జిల్లాలో ఏ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈ రిజిస్ట్రేషన్ జరగదు. ఇది గుంటూరులో ఉన్న సభ్యుల కార్యాలయాలకు ఉన్న పవర్. ఎక్కడికి వెళ్లినా, ఎవరు రిఫర్ చేసిన చివరకు ఆ ఫైల్ చేయాల్సింది గుంటూరు సబ్ రిజిస్టర్ కార్యాలయానికి. మిగిలిన మండలాలకు సంబంధించిన సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో జరగాల్సిన రిజిస్ట్రేషన్ లను గుంటూరులో చేయించుకోవచ్చు. అందుకు అందుకు అనుకూలంగా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉంది. గుంటూరులో జరగాల్సిన రిజిస్ట్రేషన్ మాత్రం ఏ మండల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనూ జరగడానికి వీలు లేదు. అది గుంటూరు సబ్ రిజిస్టర్ పెట్టిన రూల్. వారిని కాదని ఎవరైనా విషయం చేసిన, ఫైలు కదిపినా వెంటనే సదరు రిజిస్టర్ పై నిఘా పెరగడం ఖాయం. అంతటి పటిష్టంగా గుంటూరు సబ్ రిజిస్టర్లు అనాదిగా గుంటూరులో పాతుకుపై ఉండడం గమనార్హం. ఈ ప్రక్రియను చూసిన తోటి కార్యాలయాలు అధికారులు రిజిస్ట్రేషన్ కోసం వచ్చి ఈ కార్యాలయంలో జరుగుతున్న తంతును చూసి అవాక్కవుతున్నారు.

**అడిగినంత ఇవ్వండి.. లేదంటే రిజిస్ట్రేషన్ కాదు..**

ప్రభుత్వ నిబంధనలు ఏమాత్రం పట్టించుకోకుండా రిజిస్ట్రేషన్ కావాలంటే అడిగినంత ఇచ్చుకుంటేనే రిజిస్ట్రేషన్ జరుగుతాయి. ఈ విధానాన్ని కాదని, సిఫార్సులు తెచ్చుకున్న, గొప్పలకు పోయిన, వెంటనే చట్టాలు మాట్లాడతాయి. సదరు సబ్ రిజిస్టర్లు నీతి నిజాయితీ గురించి ఏ కరువు పెడతారు. నేరుగా వచ్చిన పని చేయరు. మధ్యవర్తి లేనిదే గుంటూరులోని సభ్య శాఖ కార్యాలయంలో ఒక్క రిజిస్ట్రేషన్ కూడా జరగదు. రాజధాని జిల్లాలో ఆదాయం ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో గుంటూరే కీలకమైనది. గుంటూరులో ఆస్తులు కొనడం కష్టంతో కూడినదైతే, దానిని రిజిస్ట్రేషన్ చేయించుకోవడం చాలా కష్టతరంగా మారుతోంది. రిజిస్ట్రేషన్ చేయించుకునే వారు నేరుగా వెళ్లి ఏ ప్రశ్న అడిగిన సక్రమమైన సమాధానం రాదు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్దకు వెళ్లాలంటేనే సామాన్యులు, స్థలం కొనుగోలుదారులు అమ్మకం దారులు భయపడుతున్న పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ అంశంలో పారదర్శకంగా ఉన్నామని, మధ్యవర్తులకు ప్రమేయం లేదని, రిజిస్ట్రేషన్ సంబంధించి ఎనీవేర్ సౌకర్యం కల్పించామని బాకాలు ఊదుతున్నా స్టాంపులు, రిజిస్ట్రేషన్ కార్యాలయాల పరిస్థితిలో మాత్రం ఏమాత్రం మార్పు కన్పించడలేదు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో పరిస్థితిలో మాత్రం ఏమాత్రం మార్పు కన్పించడం లేదు. అవి అవినీతికి కేంద్రాలుగా మారాయి. గుంటూరులో రిజిస్ట్రేషన్ కోసం వెళ్లిన వ్యక్తిని అక్కడి అధికారి మధ్యవర్తి ద్వారా డాక్యుమెంట్ల లోపాలు ఉన్నాయని అవి పట్టించుకోకుండా చేయాలంటే లక్షల ముట్ట చెప్పాలని కబురు పంపడం కొసమెరుపు.

**నకిలీ వీలునామాల రిజిస్ట్రేషన్లకు గుంటూరు పెట్టింది పేరు...**

నకిలీ వీలునామాలతో రూ.కోట్లు కొల్లగొట్టేందుకు అధికార పార్టీ నేతలు చేస్తున్న ప్రయత్నాలకు అండగా నిలుస్తున్నారు. కొన్ని చోట్ల ఒక సర్వేనెంబర్తో రెండు, మూడు డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేసి అందినకాడికి దండుకుంటున్నారు. భూ వివాదాలకూ ఆజ్యం పోస్తున్నారు. ఫీజు టూ ఫీజు అంటూ డాక్యుమెంట్లు బట్టి వసూలు చేస్తున్నారు. దీంతోపాటు చట్టంలో ఉన్న చిన్నచిన్న లొసుగులను ఆసరా చేసుకొని అధిక మొత్తంలో డిమాండ్ చేస్తూ వాటాలు పంచుకుంటున్నారు. గుంటూరులో ని రెండు రిజిస్ట్రేషన్ కార్యాలయల పైన అవినీతి ఆరోపణలు వెలువెత్తున్నాయి. నకిలీ వీలునామాల రిజిస్ట్రేషన్లకు, డబల్ రిజిస్ట్రేషన్లకు, కాలవ పోరంబోకు రిజిస్ట్రేషన్లకు, దేవదాయ శాఖ శాఖ కు చెందిన స్థలాల రిజిస్ట్రేషన్లకు గుంటూరులోని ప్రధాన కార్యాలయాలు రెండు పెట్టింది పేరు.

**ఆర్ ఓ, కొరిటపాడు కార్యాలయల్లో ఇద్దరు చొప్పున వసూల్ రాజాలు...**

గుంటూరులోని ఆర్ ఓ, కొరిటపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం జిల్లా లోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయలన్నింటిలోనూ డాక్యుమెంట్ రైటర్లదే హవా నడుస్తోంది. వారు వసూల్ రాజాలుగా మారారు. ఆయా కార్యాలయంలో వీరు ఉన్నంత బిజీ మరి ఎవరు ఉండరు. గుంటూరు ఆర్ ఓ తో పాటు, కొరిటపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇద్దరు చొప్పున వసూల్ రాజాలు ఉండడం గమనార్హం. సబ్ రీస్ట్రార్ లకు క్రయ, విక్రయదారులకు మధ్య అను సంధానకర్తలుగా వసూల్ రాజాలు వ్యవహరిస్తున్నారు. డాక్యుమెంట్ రైటర్లు ఒకే చెప్పకపోతే సబ్ రిజిస్ట్రార్లు ఏదో ఒక కొర్రీ వేసి రిజిస్ట్రేషన్ నిలిపివేస్తున్నారు. అప్పుడు తిరిగి బేరసారాలు సాగించాల్సి వస్తోంది. వీరా సారాలు పూర్తి అయిన అనంతరం ఈ వసూల్ రాజాలు రైటర్ తో మాట్లాడుకుని సబ్వే సార్లకు రావాల్సిన వాటాను ముందుగానే తీసుకుంటారు. అలా తీసుకున్న తర్వాత గ్రీన్ సిగ్నల్ ఇచ్చాకే సబ్ రిజిస్ట్రార్లు సంతకం పెట్టే పరిస్థితి గుంటూరులో ఉంది. వాస్తవంగా డాక్యుమెంట్ రైటర్ దస్తావేజులు రాసినందుకు ఒక్కో దానికి రూ. వెయ్యి నుంచి రూ.2 వేలు తీసుకుంటారు. అయితే రిజిస్ట్రేషన్ ఖర్చులు, సబ్ రిజిస్ట్రార్లకు ఫీజు టూ ఫీజు చెల్లించాలంటూ భారీ మొత్తాలను వసూలు చేస్తున్నారు. డాక్యుమెంట్లలో ఉన్న చిన్నచిన్న లోపాలను భూతద్దంలో చూపించి మరీ పార్టీని బట్టి ఐన కాడికి పిండుకుంటున్నారు. వీటిలోనూ సబ్ రిజిస్ట్రార్లకు వాటాలు అందుతున్నాయి. కొందరు మార్కెట్ విలువ తగ్గిస్తామంటూ డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇంకొందరి వద్ద సర్వే నెంబర్లు మారుస్తామని, ఇంకొందరికి హద్దులు మారుస్తామని( డబల్ రిజిస్ట్రేషన్ ), ఇలా చట్టంలో లొసుగులన్నింటినీ ఆసరా చేసుకుని అధిక మొత్తంలో రిజిస్ట్రేషన్ దారుల వద్ద నుండి వసుళ్ళకు పాల్పడుతున్నారు. కొన్ని సందర్భాలలో రిజిస్ట్రేషన్ చేసే వారు కూడా సబ్ రిజిస్ట్రర్లకు ముడుపులు అందించడం గమనార్హం. ప్రస్తుతం ఉన్న రిజిస్ట్రేషన్ విలువ కంటే ఎక్కువ ధరను సబ్ రిజిస్ట్రార్లతో చెప్పించి ఆతరువాత తగ్గించినట్టు కొనుగోలుదారులను నమ్మించి పెద్దమొత్తం రాబట్టుకుంటున్నారు. ఇలా డాక్యుమెంట్ రైటర్లు రైట్ అంటేనే దస్తావేజులు రిజిస్ట్రేషన్ జరుగుతోంది.

**జిల్లా హైకోర్టులో భూ వివాదాలు పెరగడానికి కొందరు సబ్ రిజిస్ట్రర్లే కారణమా..?**

కాసులకు కక్కుర్తిపడి సబ్ రిజిస్ట్రార్లు నకిలీ వీలునామాల దస్తావేజులు రిజిస్ట్రేషన్ చేస్తూ వివాదాలకు కారణమవుతున్నారు. తీరా సమస్య వస్తే తాపీగా కోర్టుకు వెళ్ళండి అంటూ వాళ్లే సలహాలు ఇస్తున్నారు. ఇప్పటికే ఇలా చేసిన అత్యంత విలువైన భూముల వాదాలపై కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి. జిల్లా కోర్టుల్లోను, హై కోర్టుల్లోను భూ వివాదాలకు సంబంధించిన కేసులు పెరగడానికి కొందరు సబ్ రిజిస్టర్ కారణమని అనేక సందర్భాలలో జరిగిన విచారణలో తేలింది. కొందరు సభ్యులు స్టాఫ్ ఎప్పటికీ కోర్టులో చుట్టూ తిరుగుతున్నా, పలువురు ఏసీబీలకు పట్టుబడ్డ, లంచాలు తీసుకుని పోస్టింగ్ వేసే వారికి ఇవేమీ పట్టడం లేదు. గుంటూరు, కొరిటపాడు, పెదకాకాని, సత్తెనపల్లి నరసరావుపేట తెనాలి మంగళగిరి లాంటి ముఖ్యమైన సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో పోస్టింగ్ కోసం లక్షల్లో ఖర్చుపెట్టినట్టుగా బహిరంగంగానే చర్చ జరుగుతుంది. ఆ ఖర్చును రాబట్టుకునే కార్యక్రమంలో భాగంగానే ఫీజు టు ఫీజు వసూలు చేస్తున్నట్లు కొందరు సబ్ రిజిస్టర్ లు బాధ తత్వ హృదయంతో చెప్తుండడం విశేషం.

## ఇంటి పన్ను 100 శాతం పూర్తి చేయాలి

### మాచవరం ఎంపీడీవో ఆదేశం



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని అన్ని గ్రామాల్లో మార్చి చివరకల్లా 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని, పి.4 సర్వేను మండలంలో త్వరగా పూర్తి చేయాలని ఇన్చార్జి ఎంపీడీవో డి.వెంగళరావు అన్నారు. మాచవరం మేజర్ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి కే కోటేశ్వరరావు, జే ఏ బి సి సైదా ఇంటి పన్ను వసూలు చేస్తున్నప్పుడు పర్యవేక్షణ చేశారు. పి.4 సర్వేను కూడా ఆయన పరిశీలించారు. సచివాలయం సిబ్బంది రెవిన్యూ సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఆయన అన్నారు. గ్రామాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు యెడల ఎంపీడీవో సంతృప్తిని వ్యక్తపరిచారు. గ్రామాల్లో క్లాపు మిత్రల ద్వారా తడి చెత్త పొడి చెత్త వేరు చేసుకుని డంపింగ్ యార్డుకు తీసుకువెళ్లటం జరుగుతుందని ప్రజలు ఆయనతో తెలపగా , గ్రామాల్లో ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించడం జరుగుతుందని ఆయన అన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో ఇంటి పన్ను వసూలు, పీ. 4 సర్వే ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

## పోసానికి బెయిల్.. రేపు విడుదల

**గుంటూరు, మేజర్ న్యూస్ :** పోసాని కృష్ణమురళికి బెయిల్ మంజూరు. అయింది. ఆదోని, విజయవాడ కోర్టుల్లో పోసానికి బెయిల్ ఇచ్చారు. ఇప్పటికే పోసానికి రాజంపేట, నరసరావు పేటలో బెయిల్ మంజూరు అయ్యింది. మొత్తం నాలుగు కేసుల్లో పోసానికి బెయిల్ మంజూరు చేశారు,ఇతర కేసుల్లో బి.ఎన్.ఎస్ చట్టం కింద పోసానికి నోటీసులు ఇవ్వాలని హైకోర్టు ఆదేశం. ప్రస్తుతం కర్నూలు జైలులో ఉన్న పోసాని కృష్ణమురళి.

## దుష్ప్రచారాల్లో జగన్, వైకాపాకు ఆస్కార్ అవార్డులు ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)



బకాయిలు పెడితే ఆ రూ. 22 కోట్ల 52 లక్షలు కూటమి వచ్చాకే కట్టామన్నారు. మధ్యాహ్న భోజనానికి రూ. 110 కోట్లు బకాయిలు చెల్లించామని తెలిపారు. ఇంత జరిగాక కూడా జగన్ ఫీజుల పేరిట ధర్నాలు అంటుంటే మొగుడుని కొట్టి మొగశాలకు ఎక్కినట్లు ఉందని ఎద్దేవా చేశారు. ఇదే కొనసాగితే జగన్‌కు ప్రజలు మళ్లీ బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. కూటమి ప్రభుత్వం, లోకేష్ విద్యాశాఖ మంత్రిగా వచ్చాక మళ్లీ విద్యావ్యవస్థను పట్టాలెక్కించే ప్రయత్నం చేస్తున్నారని దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందనే విషయం గుర్తెరిగి చర్యలు తీసుకుంటారని తెలిపారు. విద్యార్థుల్లో విలువలు, బాధ్యత, దేశభక్తి పెంచేలా చర్యలు తీసుకోవాలని, నైతిక విలువలను కూడా ఒక సబ్జెక్టుగా పెట్టి మార్కులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు.

## రాజకీయ ముసుగులో నేరాలు చేస్తే ఊరుకోం.. తాటతీస్తా

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ కక్షలు ఉండవన్నారు. గత ఐదేళ్లలో అసెంబ్లీలో బూతులు మాత్రమే విన్నామన్నారు. సోషల్?మీడియాలో కూడా రెచ్చిపోయారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అసెంబ్లీలో బూతులు లేవన్నారు. కేవలం సమస్యలపై చర్చిస్తున్నామని తెలిపారు. ఆడబిడ్డలపై అఘాయిత్యాలు చేసి తప్పించుకోవాలని చూస్తే వదిలిపెట్టం అన్నారు. రాష్ట్రంలో రౌడీయిజం ఆనవాళ్లు ఉండడానికి వీల్లేదన్నారు. వివేకానందరెడ్డి హత్యకేసును గుండెపోటుగా చిత్రీకరించేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా చెబుతున్నా.. రౌడీయిజం చేసి తప్పించుకుంటామంటే వదిలిపెట్టం అన్నారు. భూవివాదాలు పరిష్కరించేందుకు లాండ్?గార్బింగ్?చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. ఎవరైనా భూ కబ్జాలు చేస్తే తప్పించుకోలేరని తెలిపారు. హత్యారాజకీయాలు మరక అంటకుండా 40 ఏళ్ల రాజకీయాలు చేశానని అన్నారు. ఎవరైనా హత్యా రాజకీయాలు చేసినా వారిపై ప్రజల్లో పోరాడామని తెలిపారు. మీ నియోజకవర్గాల్లో లాం అండ్? ఆర్డర్? కంట్రోల్? చేయడం మీ బాధ్యత అని ఎమ్మెల్యేలకు సూచించారు. సాంకేతిక ఉపయోగించుకుని నేరాలను అదుపు చేస్తామన్నారు. పోలీసు యంత్రాగాన్ని అప్రమత్తం చేస్తామని సీఎం తెలిపారు. సైబర్?సెక్యూరిటీ కూడా చాలా ముఖ్యమన్నారు. 26 సైబర్ స్టేషన్లను తీసుకువస్తున్నామని తెలిపారు.

## పట్టణంలో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధం



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న అన్ని హోల్ సేల్ వ్యాపారస్తులకు ప్లాస్టిక్ నిషేధ సర్కులర్స్ ఇవ్వడం జరిగినది. ఇందులో భాగంగా (120 మైక్రాన్స్ కంటే తక్కువ) ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, ధర్మకోల్స్ ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాసులు, ప్లాస్టిక్ జెండాలు మొదలైనవి అమ్ముటకు ప్రభుత్వం నిషేధించడమైనది. మంగళవారం పట్టణంలోని అన్ని ప్లాస్టిక్ హోల్ సెల్ మరియు రిటైల్ షాపుల నందు రైడ్ నిర్వహించి ఈ విషయంపై అవగాహన కల్పించడం జరిగినది. మరియు నిషేధించబడిన సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ ఇతర నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు అమ్మిన లేదా వినియోగించిన, అటువంటి వారిపై రూ.5000/- వరకు జరిమానా మరియు చట్ట పరమైన చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో శానిటరీ సెక్రటరీలు మరియు మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

దుగ్గిరాల రైలు పేట సమీపంలో గల శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా ముగిశాయి. ఈనెల ఏడు నుంచి స్వామివారికి ఐదు రోజులు పాటు ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలను కొనసాగించారు. చివరి రోజున స్వామివారికి ఉదయం సుప్రభాత సేవ, నవనీత హారతి, నిత్య కైంకర్యారాధన, ఏడు గంటలకు ఉ క్త హెూమం, నిత్య హెూమం, పారమాత్మిక హెూమం నే ఆలయ బలి హరణ, నవ కుటుంబారాధన, తదుపరి చతుర్ధ కళశ.స్నపన, చక్రస్నానం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు భక్తులు విశేషంగా పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం 4000 మంది పైబడి అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీమాన్ శ్రీ భాష్యం నరసింహ సాకేత్, వేదాం



తం రామచంద్ర, ఆలయ కమిటీ సభ్యులు కొంగర సుధీర్, చుండూరు. ఉమామహేశ్వరరావు, కోనేరు మల్లికార్జునరావు, వంక ధార సాయి ఫణి వరప్రసాద్, నేలవల్లి సాంబశివరావు, విట్టల్. కంభం పాటి క్రాంతి కుమార్, అద్దేపల్లి మస్తాన్, జంపాల శ్రీధర్, తోకల బాలాజీ గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తడి చెత్త పొడి చెత్త సేకరణ పై అవగాహన





**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

గ్రామంలో పారిశుద్ధ్యన్ని మెరుగుపరుస్తూ తడి చెత్త ,పొడి చెత్త సేకరణ పై అవగాహన కల్పించేందుకు మంగళవారం. సమావేశాన్ని ఏర్పాటు చేశారు. డ్వాక్రా మహిళలకు, ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ నిర్వహణ పై ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎంపీడీవో ఏ . శ్రీనివాస రావు, ఈవో ఆర్ డి కేజే నెహ్రూ, పంచాయతీ సెక్రెటరీ కె.వివేకానంద పాల్గొని డ్వాక్రా మహిళలకు గ్రామ సమాఖ్య సభ్యులు ఆశ వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు.

పంచా యతీరాజ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు దుగ్గిరాల గ్రామ పంచాయతీ పరిధిలో గల ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ వద్ద గ్రామంలోని ఆశా వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు డ్వాక్రా మహిళలకు తడి చెత్త పొడి చెత్త సేకరణ పై అవగాహన కల్పించారు.

గ్రామ ప్రజలు కూడా పారిశుద్ధ్యన్ని మెరుగుపరిచే ప్రక్రియలో భాగంగా తమ ఇండ్ల నుండి వచ్చే వ్యర్థ పదార్థాలను తడి చెత్త పొడి చెత్తను సేకరించే సిబ్బందికి అందజేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావ, ఈవో పీఆర్డి కె.జవహార్ లాల్ నెహ్రూ, పంచాయతీ సెక్రటరీ కె.వివేకా నంద, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడే నూతనంగా ప్రారంభం కానున్న కాకతీయ క్రెడిట్ కోఆపరేటివ్ బ్యాంక్

**దుగ్గిరాల, మేజర్ న్యూస్**



దుగ్గిరాల గ్రామంలో ది కాకతీయ క్రెడిట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం కానున్నదని బ్యాంక్ చైర్మన్ డిఎల్ కాంతారావు మంగళవారం తెలిపారు. దుగ్గిరాల గ్రామంలో నూత నంగా ప్రారంభించబోతున్న కాకతీయ క్రెడిట్ కోఆపరేటివ్ బ్యాంక్ గురించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బ్యాంకు జనరల్ మేనేజర్ పాటిబండ్ల బండ్ల రవీంద్రనాథ్, బ్రాంచ్ మేనేజర్ కే. ధనలక్ష్మి, ఆర్.గాయత్రి, ఎస్. నలిని, బి. రాణి, ఎస్ .హరికృష్ణ, ఎల్. పుష్ప. వై మహేష్ బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపై ఎంపీడీవో సమీక్ష

నూజెండ్ల మేజర్ న్యూస్:-మండలంలోని పమిడిపాడు గ్రామ సచివాలయాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరి ఉమాదేవి విజిట్ చేసి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలపై సమీక్ష నిర్వహించి సర్వేలను త్వరగా పూర్తిచేయాలని దిశా నిర్దేశం చేశారు.



## నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు అడుగుజాడల్లో



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

పారిశుద్ధ్య కార్యక్రమం నరసరావుపేట ప్రకాష్ నగర్ 60 అడుగుల రోడ్డు పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు అడుగుజాడల్లో నడుస్తున్నారు. స్వచ్ఛ - నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని ప్రకాష్ నగర్ 60 అడుగుల రోడ్డు లో 11వ వార్డ్ లో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు కాలువ లోని పూడిక తీసి మురుగు నీరు పారేలా చేశారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న గడ్డి,పిచ్చి మొక్కలను తొలగించారు. ఆ ప్రాంతంలోని రోడ్లను పరిశుభ్రం చేశారు. పట్టణంలో ఎవరి వీధి వారే కాలువల పూడిక తీసే లాగా ఎవరి విధి వారే శుభ్రం చేసుకునే లాగా అక్కడ ఉన్న అధికారులు, ప్రజలు. కలిసి శుభ్రం చేసుకోవాలని కోరుకుంటూ - ఎమ్మెల్యే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరుకుంటూ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది..

## అప్పుల బాధ తాళలేక ఇల్లు వదిలి వెళ్ళిన మిర్చి వ్యాపారి రామకృష్ణ

### - పాత గుంటూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

**గుంటూరు సిటీ, మేజర్ న్యూస్**



పాత గుంటూరులో జి కె రావు నగర్ 1 స్ట్ లైన్ లో మిర్చి వ్యాపారం చేసుకునే పుల్లలచెరువు రామకృష్ణ మిర్చి వ్యాపారంలో నష్టం రావటంతో అప్పుల వారి బాధ భరించలేక గత 50 రోజు నుంచి కనిపించకుండా వెళ్లిపోయారని వారి కుటుంబ సభ్యులు పాత గుంటూరు పోలీస్ స్టేషన్లో వారం రోజు క్రితమే తెలియజే చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో పాత గుంటూరు పోలీస్ స్టేషన్ వారు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అతను ఆచూకీ తెలిసినవారు 7569097269 గల నెంబర్ కు ఫోన్ చేయడం గాని, పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వడం గానీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

# లేబర్ కోర్టును ఆశ్రయించిన ఈదులమూడి



**గుంటూరు, మేజర్ న్యూస్**

ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈదులమూడి మధుబాబు ఆధ్వర్యంలో నగరపాలక సంస్థకు చెందిన గాంధీ పార్క్ లో వర్కౌట్ సోర్సింగ్ పద్ధతి పై విధులు నిర్వహించిన 13 మంది సెక్యూరిటీ గార్డ్స్ అరండల్ పేట లోని కార్మిక శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ షేక్ సుభానిని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ గాంధీ పార్క్ లో 2023 డిసెంబర్ నుండి నగరపాలక సంస్థ వారు సేవా సుప్రీం అనే ఏజెన్సీ ద్వారా వర్క్ ఔట్సోర్సింగ్ పద్ధతి పై 13 మంది సెక్యూరిటీ గార్డ్స్ గా విధులు నిర్వహించుటకు నియమించుకోవటం జరిగిందన్నారు. నగరపాలక సంస్థ వారు ఒక్కొక్క సెక్యూరిటీ గార్డ్ కు నెలకు 14 వేల 3 37 రూపాయలు నెలకు వేతనంగా నిర్ణయించడం తోపాటు అందులోనే పిఎఫ్, ఈఎస్ఐ యూనిఫారం సదుపాయాలు కల్పించవలసినదిగా ఆ ఏజెన్సీ వారికి షరతులతో ఆ పనిని అప్పగించారని, అయితే ఏజెన్సీ వారు ఈ 13 మంది సెక్యూరిటీ గార్లకు అరకొరగా జీతాలు ఇస్తూ ఇప్పటివరకు పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కల్పించకుండా వారి శ్రమను దోచుకున్నారని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగరపాలక సంస్థ కమిటీ సభ్యులైన జనరల్ సెక్రెటరీ రాయపూడి కోటి బాబు, ట్రెజరర్ నాగిపోగు సుమన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గాలి యేసు బాబు సెక్యూరిటీ గార్డ్స్ పాల్గొన్నారు.

## శివాలయములో ఇ-టెండరు, సీల్డ్‌టెండరు కమ్ బహిరంగ వేలము పాటలు



పెదకాకాని మేజర్ న్యూస్:- శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం, పెదకాకానికి సంబంధించి 2025-27 ఆర్థిక సంవత్సరములకు సంబంధించి ఇ-టెండరు, సీల్డ్ టెండరు కమ్ బహిరంగ వేలము పాటలు మంగళవారము ఉదయం గం.11 నుండి కోగంటి సుశీల్‌కుమార్ కార్యనిర్వహణాధికారి శ్రీ అమరావతి అమరేశ్వర స్వామి వారి దేవస్థానం సహాయ కమిషనర్ కోగంటి సునీల్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. గత సంవత్సరం పాటలు కంటే అధికంగా ప్రస్తుత సంవత్సరం ఆదాయం వచ్చినట్లు ఉప కమిషనర్ తెలిపారు.మొత్తం 26ఐటములకు గాను, 15 ఐటములకు ఇ-టెండరు, సీల్డ్ టెండరు కమ్ బహిరంగ వేలము పూర్తి అయినట్లు మిగిలిన 11 ఐటములకు 19న బుధవారము ఉ. గం. 11 నుండి ఆలయ ప్రాంగణములో దేవదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించుట జరుగునని తెలిపారు. సదరు పాటలకు సంబంధించిన లైసెన్సు హక్కుల షెడ్యూల్స్‌ను ది.16 ఆదివారము నుండి 18 మంగళవారము వరకు కార్యాలయ పనివేళలు ఉ.గం. 9 నుండి సాయంత్రం గం.6 వరకు పొందవచ్చునని, ది.19 బుధవారము ఉ. గం.10 లోపు టెండరు షెడ్యూల్స్‌ను కార్యాలయము నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు షరతు నిబంధనలకు లోబడి దాఖలు చేయు ఆవకాశం కలదని తెలిపారు.

# యువతా మేలుకో - భవితను మార్చుకో

**- వైసీపీ రాష్ట్ర యువజన నేత నూనె ఉమామహేశ్వరరెడ్డి పిలుపు - నేడు యువత పోరు**



**గుంటూరు మేజర్ న్యూస్:**

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల్ని చెల్లించకుండా.. కూటమి ప్రభుత్వం విద్యార్థులను చదువులకి దూరం చేస్తుందని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూనె ఉమామహేశ్వరరెడ్డి ధ్వజమెత్తారు. దీనికి నిరసనగా లేళ్ళ అప్పిరెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థుల కోసం యువత ఉద్యమబాట పడుతున్నట్లు ఆయన వెల్లడించారు. మార్చి 12వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి జరుగనున్న పోరును జయప్రదం చేయాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఫీజు పోరును జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం బృందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నూనె ఉమామహేశ్వరరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ తన పాలనలో 18,000 కోట్ల రూపాయలతో ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన, అమ్మ ఒడి వంటి పథకాలు విజయవంతంగా అమలు చేసిన నిజం అందరికీ తెలిసిందేనని వ్యాఖ్యానించారు.

2023-24లో ఎన్నికల కోడ్ కారణంగా ఏర్పడిన బకాయిలు చెల్లించాల్సిన బాధ్యత నుంచి ప్రస్తుత కూటమి ప్రభుత్వం పక్కకు తప్పుకోవడం సమంజసం కాదని ఆయన హితవు పలికారు. ఆ బకాయిలతో కలిపి, ఇప్పటి వరకు 3900 కోట్ల రూపాయలను ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని ఆయన వివరించారు. లక్షల మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు సంబంధించిన ఈ అంశంలో ఇంకా జాప్యం చేయకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన డబ్బులను వెంటనే విడుదల చేయాలని నూనె ఉమామహేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. సమావేశంలో ఆలా కిరణ్, కాటూరి విజయ్, చల్లా శివకోటి, ఏసోబు, పవన్, పేరపాగు బాబు, గోపి, సలీం, జిలాని, రాజు, పవన్, బెళ్ళు, తదితర విద్యార్థి, యువజన నేతలు పాల్గొన్నారు.

# రూ.5తో ఆకలి తీరుస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్న ప్రజలు

**- నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:**

అన్న క్యాంటీన్లలో ఆహారం తీసుకుంటున్న ప్రజలు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తూ రూ.5తో ఆకలి తీరుస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మిర్చి యార్డ్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని పరిశీలించి ప్రజలతో మాట్లాడి, సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే నాణ్యమైన, రుచికరమైన ఆహారం పేదలకు అందుతుందన్నారు. ప్రధానంగా మిర్చి యార్డ్ దగ్గరలోని క్యాంటీన్ లో పూటకు 5 వందల మందికి పైగా ఆహారం తీసుకుంటున్నారన్నారు. ప్రజలు కూడా ఆహార నాణ్యత, రుచిపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. క్యాంటీన్లకు వస్తున్న పేదవారికి ఎవ్వరికీ ఆహారం అందలేదని ఫిర్యాదు రాకూడదని, అందుకు తగిన విధంగా ఆహారం సరఫరా జరిగేలా అక్షయపాత్ర సిబ్బంది అందించాలన్నారు. ప్రజలు క్యాంటీన్ లో అందే ఆహారంపై తమ అభిప్రాయాలను క్యూఆర్ కోడ్ ద్వారా తెలియ చేయవచ్చున్నారు.

# అంగన్వాడి ఆత్మహత్య

సత్తెనపల్లి మేజర్ న్యూస్ : నకరికల్లు మండలం పాపిశెట్టి పాలెం గ్రామానికి చెందిన అంగనవాడి కార్యకర్త ఫాతిమా బేగం (35) ఆత్మహత్యకు పాల్పడింది. గ్రామస్తుల సమాచారం మేరకు ఆదివారం వ్యక్తిగత కారణాలతో పురుగుమందు తాగింది. వెంటనే బంధువులు నరసరావుపేట ఆసుపత్రి తంలించారు. పరిస్థితి చేయి దాటితో గుంటూరు ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. ఆమెకు భర్త ముగ్గురు కుమారులు ఉన్నారు. అంగన్వాడి పోస్ట్ ఉంచి తొలగిస్తామని బెదిరింపులతో ఆత్మహత్య పాల్పడినట్లు స్థానికులు అనుకుంటున్నారు. ఈ ఘటనపై పోలీసులు మాకు ఇటువంటి ఫిర్యాదు అందలేదన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం - ఎంపీడీవో వెంగళరావు

**మాచవరం మేజర్ న్యూస్**

మాచవరం ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జి ఎంపీడీవో వెంగళరావు మంగళవారం తెలిపారు. ఎంపీపీ దారం అంబులమ్మ అధ్యక్షతన జరిగే ఈ సమావేశం ఉదయం 10:30 కు ప్రారంభమవుతుందన్నారు ఈ సమావేశానికి జడ్పిటిసి తో పాటు మండల కో ఆప్షన్ సభ్యులు మండలంలోని అన్ని గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తప్పనిసరిగా పూర్తి రికార్డ్స్ తో హాజరుకావాలని ఆయన తెలిపారు.



# సింగరుట్ల శ్రీ లక్ష్మీనరసింహస్వామి కి 3లక్షల వెండి ఆభరణాలు బహుకరణ

**మాచవరం, మేజర్ న్యూస్**

మాచవరం మండలం పిల్లుట్ల శివారు సింగరుట్ల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు పురస్కరించుకొనిదేవస్థానానికి పిల్లుట్ల కు చెందిన జీవి జి కే రెడ్డి కుమారుడు గుర్రం గోపి శ్రీధర్ రెడ్డి దంపతులు మూడు లక్షల రూపాయల విలువ చేసే వెండి కవచాలను ఆభరణాలను ఉత్సవ విగ్రహాలనుఅందించారు ఈనెల 14వ తేదీన స్వామివారి కల్యాణం సందర్భంగా ఈ ఆభరణాలను స్వామి వారికి అలంకరిస్తామన్నారు ఇందులో భాగంగా ఆదివారం పిల్లుట్ల శివాలయంలో ఈ వెండి ఆభరణాలకు ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లుట్ల గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# పారిశుధ్య పనుల్లో మెరుగుదల ఉండాలి :నగర కమిషనర్ పులి శ్రీ నివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య పనుల్లో మెరుగుదల ఉండాలని, ఇప్పటికే ప్రజారోగ్య విభాగం పటిష్టతకు ప్రణాళికాబద్దమైన చర్యలు తీసుకున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ తమ రోజు వారీ పర్యటనలో భాగంగా జిఎంసి వెహికిల్ షెడ్, సంగడి గుంట, కొత్తపేట, రైల్ పేటల్లోని పలు ప్రాంతాలలో పర్యటించి పారిశుధ్యం, అభివృద్ధి పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ తొలుత జిఎంసి వెహికిల్ షెడ్ ని పరిశీలించి, పారిశుధ్య పనులకు డివిజన్ల వారీగా కేటాయించిన ట్రాక్టర్లు, పుష్ కాట్స్, ఈ-ఆటోల గురించి ఇన్స్పెక్టర్లను సెట్ ద్వారా అడిగి తెలుసుకొని మాట్లాడుతూ, శానిటరీ డివిజన్లకు కేటాయించిన ట్రాక్టర్లు ఇన్స్పెక్టర్ల నిర్వహణలోనే ఉంటాయని, చెత్త తరలింపుకు వాహనాలు అందుబాటులో లేవనే సమస్య రాకుండా డివిజన్లకు వాహనాలు అందించామని తెలిపారు. పారిశుధ్య కార్మికులు తప్పనిసరిగా పారిశుధ్య పనుల్లోనే ఉండాలి తప్ప



డెప్యుటేషన్, సూపర్వైజర్ పేరుతో ఉండడానికి వీలు లేదని స్పష్టం చేశారు. తమ రోజువారీ విధుల్లో కార్మికుల పనిని, హాజరుని తనిఖీ చేస్తామన్నారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణకు సీనియర్ అధికారులను కేటాయించామని, ప్రతి రోజు కార్మికుల మస్టర్, పారిశుధ్య పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తారన్నారు. శానిటేషన్ కార్యదర్శులు తప్పనిసరిగా నిర్దేశిత సమయంలో విధుల్లో ఉండాలన్నారు. డివిజన్ ల వారీగా వాహనాలు, పుష్ కాట్స్ అన్నీ అందుబాటులో ఉన్నాయని, ఎక్కడా పారిశుధ్య పనుల్లో ఫిర్యాదులు రావడానికి వీలులేదన్నారు. ఎక్కడైనా ఈ-ఆటోలు, పుష్ కాట్స్ మరమత్తుకు గురైతే వెంటనే వెహికిల్ షెడ్ కి పంపాలన్నారు. షెడ్ కి మరమత్తుకు వచ్చిన వాహనాలు, పుష్ కాట్ లను వేగంగా చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం సంగడి గుంట, కొత్తపేట, రైల్ పేటల్లో పారిశుధ్య పనులను తనిఖీ చేసి, మైక్రో ప్యాకెట్స్ ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరగాలన్నారు. జిటి రోడ్ లో స్వీపింగ్ మెషిన్ ల పనితీరు పరిశీలించి, మెయిన్ రోడ్ల డివైడర్ల పక్కన పరిశుభ్రంగా ఉండేలా ప్రతి రోజు స్వీపింగ్ జరగాలన్నారు. పర్యటనలో ఏఈలు, టిపిఎస్ లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# చెన్నా పాలెంలో పొలం పిలుస్తుంది

## - ఏ డి ఏ శ్రీకృష్ణదేవరాయలు



మాచవరం, మేజర్ న్యూస్ మాచవరం మండలంలోని చెన్నాయపాలెం గ్రామ పరిధిలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిని కే.రామమ్మ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సహాయ వ్యవసాయ సంచాలకులు బీ. శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ వివిధ పంటల యాజమాన్యం పద్ధతుల గురించి రైతులకు వివరించడం జరిగింది. అదేవిధంగా వేసవిలో రైతులు లోతు దిక్కులు చేసుకొని ఉంచుకోవాలని, అవకాశం ఉన్న పొలంలో వ్యవసాయ శాఖ వారు తరఫున 50% రాయితితో ఇచ్చేటువంటి పచ్చిరొట్ట పంటలు వేసుకున్నట్లయితే భూమి సారం పెంచిన వారు అవుతామని తెలియజేశారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్నటువంటి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య ఇంకా మండలంలో చేయించుకొని వారి ఉంటే త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. దీని ద్వారా మాత్రమే వివిధ రకాలైనటువంటి ప్రభుత్వ పథకాలకు అర్హులు అవుతారని తెలియజేశారు. అలాగే సచివాలయ సిబ్బంది తమ గృహాలను సందర్శించి పి4 సర్వేసు చేసేటప్పుడు వారికి సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది యం .గోపి, సి. హెచ్. వంశీ, పంచాయతి కార్యదర్శి నాగ మల్లేశ్వరరావు, వీఆర్వో అఖిల్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సీఎం యువతకు తీరని మోసం చేశారు

### కాసు మహేష్ రెడ్డి



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్**

సీఎం చంద్రబాబు నాయుడు యువతకు తీరని మోసం చేశారని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి నరసరావుపేట లో మంగళవారం మాట్లాడుతూ .. మాజీ సీఎం జగన్మోహన్రెడ్డి చేపట్టిన యువత పోరు కార్యక్రమాన్ని గురజాల నియోజకవర్గ యువత, యువత నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. రేపు నరసరావుపేటలో ఉదయం 10 గంటలకు గాంధీ పార్క్ వద్ద నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ధర్నాకు వెళ్లి.. వినతి పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## శివశక్తి ఆధ్వర్యంలో అన్న ప్రసాదం పంపిణీ..



**వినుకొండ మేజర్ న్యూస్**

శివశక్తి సేవలు పేద ప్రజలను ఎంతగానో ఆదుకుంటున్నాయని ఈపూరు మండలం టిడిపి నాయకులు రాపర్ల జగ్గారావు అన్నారు. ఈపూరు నుండి ముప్పాళ్ళ వెళ్ళు మార్గంలో వేంచేసియున్న శ్రీ బోటిమీద ప్రసన్నాంజనేయ స్వామి వారి తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన ఉచిత ప్రసాదం, మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమాన్ని మండల టిడిపి నాయకులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా జగ్గారావు మాట్లాడుతూ పేద ప్రజలకు సేవనందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు, లీలావతి దంపతులు శివశక్తి ఫౌండేషన్ ద్వారా 25 ఏళ్లగా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేసి ఆదుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఏటా తిరుణాల సందర్భంగా శివశక్తి ద్వారా భక్తులకు అన్నప్రసాదాలు, త్రాగునీరు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఈపురు మండలం మండల పార్టీ అధ్యక్షులు తిరుమల శెట్టి బాలయ్య, సర్పంచ్ గోనుగుంట్ల శ్రీను, మేనేజర్ రమేష్, బొల్లా సుబ్బారావు, రామయ్య, అయినవోలు కోటేశ్వరరావు, గడిపూడి వేణు తదితరులు పాల్గొన్నారు..

## గత వైసీపీ ప్రభుత్వం చేసిన భారీ భూ కుంభకోణాన్ని లోక్ సభలో ఎండగట్టిన టీడీపీపి నేత నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు



**నరసరావుపేట మేజర్ న్యూస్:**

ఈరోజు జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో.. జీరో అవర్ లో జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కుంభకోణాలపై గళం విప్పారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున భూకబ్జాలు, ప్రజా వనరుల దుర్వినియోగం జరిగింది.40 వేల ఎకరాల అసైన్డ్ భూములను అక్రమంగా ఫ్రీహెల్డ్ గా మార్చారు... దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.14,831 కోట్ల నష్టం వాటిల్లింది. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని నిజమైన యజమానులకు భూహక్కులు పునరుద్ధరించేందుకు సహకరించాలి. జగన్ ప్రభుత్వం కేంద్ర నిధుల దుర్వినియోగంపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలి. ఏపీ ప్రభుత్వం సవరించిన కొత్త ల్యాండ్ రీ సర్వే, టైట్లింగ్ యాక్ట్ కు కేంద్రం అనుమతి తెలపాలి. మాజీ సీఎం జగన్ బొమ్మను సరిహద్దు రాళ్లపై ముద్రించి రూ.700 కోట్లను వృథా చేశారు. అక్రమంగా కేటాయించిన నిషేధిత భూములతో ఇళ్ల స్థలాల పట్టాల పథకం కింద రూ.3 వేల కోట్లు దుర్వినియోగం అయ్యాయి. నకిలీ పత్రాలతో విశాఖ, తిరుపతి, చిత్తూరులో రూ.4,939 కోట్ల విలువైన పట్టణ భూములను కబ్జా చేశారు.ఏపీ ల్యాండ్ టైటింగ్ యాక్ట్ 2022 లో మార్పులు చేసి.. అధికారాన్ని వైసీపీ విధేయులకు కట్టబెట్టింది.తక్షణమే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని శ్రీ కృష్ణ దేవరాయలు డిమాండ్ చేశారు. పారదర్శకత, న్యాయం కోసం సవరించిన ల్యాండ్ రీసర్వే, టిట్లింగ్ ఫ్రేమ్ వర్క్ కు కేంద్రం ఆమోదం తెలపాలి. కఠినమైన కేంద్ర పర్యవేక్షణతో అవినీతి రహిత, సాంకేతిక ఆధారిత రీసర్వేకు తాజాగా నిధుల కేటాయింపు చేయటంతో పాటు, గత ప్రభుత్వం కేంద్ర నిధుల దుర్వినియోగంపై నిష్పక్షపాతంగా విచారణ జరిపితే జవాబుదారీ తనం ఏర్పడుతుంది. సుపరిపాలన, ప్రజల హక్కుల పునరుద్ధరణకు టీడీపీ కట్టుబడి ఉందని, గతంలో జరిగిన అన్యాయాలను సరిదిద్దేందుకు కేంద్రం సహకరించాలని లావు శ్రీకృష్ణ దేవరాయలు కోరారు.

## కళాశాల ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగ అవకాశాలు

### ఆర్ వి ఆర్ అండ్ జెసి ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :**

జె ఎస్ డబ్ల్యూ (జిందాల్) కంపెనీ వారు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో 6 గురు ఆర్.వి.ఆర్ అండ్ జె.సి.ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆర్ వి ఆర్ అండ్ జెసి ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులకు రూ. ప్రపంచ వ్యాప్తంగా ఉక్కు, శక్తి, మౌలిక సదుపాయాలు, ఇతర వ్యాపార రంగాల్లో అగ్రగామిగా ఉన్న జిందాల్ గ్రూప్‌కు చెందిన జె.ఎస్.డబ్ల్యూ కంపెనీలోతమ కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికై,రూ.6.5 లక్షల ప్యాకేజీతో ఉద్యోగ అవకాశాలు పొందడం గర్వించదగిన విషయమని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని తమ హర్షం వ్యక్తం చేసారు.ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను మంగళవారం కళాశాల సిబ్బంది అభినందించారు. ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలతో పాటు కోర్ కంపెనీల ద్వారా కూడా అధిక వేతనాలతో తమ కళాశాల విద్యార్థుల యొక్క నియామకం, విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ ఏడాది 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇప్పటి వరకు 618 మంది విద్యార్థులు వివిధ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు పొందారని, మరికొన్ని కంపెనీల నుండి నియామక పత్రాలు రానున్నాయని తెలుపుతూ,ఈ నియామక డ్రైవ్ లో బి.టెక్ చివరి సంవత్సరం చదువుతున్న కెమికల్ ఇంజినీరింగ్ విద్యార్థిని కె. చాందిని, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విద్యార్థి ఎమ్. వివేక్, మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు గుంటి పీటర్ పాల్, ఎమ్. అజయ్ శ్రీకృష్ణ, వర్ధన కె, వై. శ్యామ్ కుమార్ ఉద్యోగ అవకాశాలను సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల అకడమిక్ అండ్ ఆర్%డ%డి డైరెక్టర్ డా.కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి.శ్రీనివాసరావు, వివిధ శాఖల విభాగాధిపతులు, కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్స్ శ్రీ సి.హెచ్. శ్రీనివాసరావు, డా.కె.సురేష్ బాబు తదితరులు అభినందించారు.

## 14న శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం

**మాచవరం, మేజర్ న్యూస్**

మాచవరం మండలం పిల్లుట్ల శివారు సింగరొట్ల కొండపై స్వయంభుగా వెలసిన శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు ఈనెల 14వ తేదీన నిర్వహిస్తున్నట్లు పిల్లుట్ల గ్రామ సర్పంచ్ లగవరపు శివపార్వతి సాంబశివరావు తెలిపారు. ఈ వేడుకలు ఈనెల 11వ తేదీ నుండి ప్రారంభం అయ్యాయని ఆయన అన్నారు అయ్యాయని తెలిపారు.12వ తేదీన స్వామి వారి ఫౌ జు సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నారు . కొండపైన వెలసిన ఈ స్వామి ఎంతో గొప్ప మహిమగల లక్ష్మీనరసింహస్వామి అని స్వామివారిని దర్శించుకొని ఈనెల 14వ తేదీన కొండ దిగువన కళ్యాణ మండపంలో లక్ష్మీ నరసింహ స్వామి (కొండ సింగరయ్య) వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు ఈ సందర్భంగా పిల్లుట్ల సింగరాయపాలెం తండా గ్రామస్తుల సహకారంతో వేలాదిమందికి కళ్యాణం రోజు మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. 15వ తేదీన ఉదయం 10 గంటలకు సింగరాయపాలెం తండా గ్రామంలో స్వామివారికి వసంత సేవా కార్యక్రమం ఉంటుందన్నారు . 16వ తేదీన పెల్లుట్ల గ్రామంలో రాత్రి 7 గంటలకు మరల వసంత సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి సేవా కార్యక్రమాల్లో పాల్గొని కళ్యాణం తిలకించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని దేవస్థాన భక్త బృందం తెలిపారు కళ్యాణం అనంతరం రాత్రికి పిల్లుట్ల మల్లవోలు గ్రామాల్లో స్వామి వారు ప్రత్యేక వాహనంపై ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు స్వయంభుగా వెలసిన లక్ష్మీ నరసింహ స్వామి వారి పాదాల కింద ఇప్పటికి కూడా కోనేరు ఉంటుందన్నారు.

# రైతులందరూ ప్రకృతి వ్యవసాయ విధానాలు అవలంబించాలి

వినుకొండ మేజర్ న్యూస్

వినుకొండ పట్టణంలో మార్కెట్ యార్డ్ లో మండల స్థాయి వ్యవసాయ శాఖ , ఉద్యానవన శాఖ అనుబంధ శాఖలు,వెలుగు సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయశాఖల తో మండలం లెవెల్ కన్వర్జెన్సీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.



ఈ మీటింగుకి ముఖ్య అతిథులుగా ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమల కుమారి మండల వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి వెలుగు ఏ పి ఎం రామాంజనేయులు, ప్రకృతి వ్యవసాయ జిల్లా శిక్షకుడు సైదయ్య, హాజరు కావడం జరిగింది. అమల కుమారి మాట్లాడుతూ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రతి ఒక్క రైతు తనకున్న మొత్తం భూమిని ప్రకృతి వ్యవసాయం కింద నమోదు చేసుకోవాలని అంతే కాకుండా తనకున్న మొత్తం పొలంలో పీఎండిఎస్(నవధాన్య) విధానాన్ని అమలు చేయాలని ఈ విధానం వలన భూమి సారవంతం కావడమే కాకుండా వేసవి కాలంలో వారి కుటుంబ అవసరాలకు కావలసిన ఆకుకూరలో కూరగాయలు లభిస్తాయని పశువులకు మేతగా ఉపయోగపడుతుందని తరవాత ప్రధాన పంట లో చెడ్డ పెడల నివారణ జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది. జిల్లా శిక్షకుడు సైదయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించు కోవాలని ప్రతి సోమవారం మండల ఆఫీస్ దగ్గర ప్రకృతి ఉత్పత్తుల విక్రయ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని దాని ద్వారా వారు హాస్పిటల్స్‌కు వెచ్చించే ఖర్చు తగ్గుతుందని చెప్పడం జరిగింది. మండల ఏవో వరలక్ష్మి మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రతి రైతు వారికున్న మొత్తం భూమిలో పి ఎం డి ఎస్ (నవధాన్య) విధానం ఆచరించాలని ఈ విధానం వలన భూమిలో కర్బన శాతం పెరుగుతుందని ప్రస్తుతం రైతుల భూముల్లో కర్బన శాతం 0.5 కన్నా తక్కువగా ఉందని భూమిలో కర్బన శాతం తక్కువగా ఉండటం వలన పంటలకు చీడపీడల ఉధృతి ఎక్కువగా ఉంటుందని పంటలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుందని భూమిలో కర్బన శాతం పెంచాలి అంటే ప్రతి ఒక్క రైతు ఈ ప్రకృతి వ్యవసాయ విధానాలు అవలంబించాలని సూచి ంచడం జరిగింది. వివిధ రకాల సూక్ష్మజీవులు వృద్ధి చెందుతా యని చెప్పడం జరిగింది. పీఎంవీరంజనేయులు మాట్లా డుతూ ప్రతి యానిమేటర్ తన పరిధిలోని స్వయం సహాయక సంఘాల్లో గల ప్రతి రైతును ప్రకృతి వ్యవసాయం వైపు తీసుకువెళ్లాలని ప్రతి ఒక్కరూ కిచెన్ గార్డెన్ ఉండేవిధంగా చూడాలని సంఘము లోని ప్రతి రైతు ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో పేర్లు నమోదు చేయాలని చెప్పడం జరిగింది. ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న కూరగాయలు ఆకులు తీసుకోవడం వల్ల వాటిలో విషపూరితమైన రసాయన పురుగు మందులు అధికంగా ఉన్నందువలన భయంకరమైన క్యాన్సర్ గుండె జబ్బు రక్తహీనత వస్తుందని సూచించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయంలో నవధాన్య సాగు చేసి ఉత్తమ ఫలితాలు సాధించిన రైతులకు సన్మానం చేయడం జరిగింది. తరువాత వేసవికాలంలో కూడా విత్తనాలు మొలకెత్తడానికి వీలుగా విత్తన గుళికల విధానం ఎలా చేయాలో డెమో చేసి చూపించడం జరిగింది ఈ కార్యక్రమానికి మండల సీసీలు కృష్ణ, నాగసుబ్బరావు, ప్రసాదు,రమణ, బేబిరాని డివిజన్ మాస్టర్ ట్రైనర్ తిరుపతిరావు, ప్రకాశరావు, భాస్కర రావు, లక్ష్మీ దుర్గ, హనుమంతరావు, లక్ష్మా నాయకు, నాగరాజు, కోటేశ్వరావు, యూనిట్ ఇంచార్జి శివలక్ష్మి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొనడం జరిగింది.

# ప్రజల ఆర్థిక సాధికారితకు పి- 4 సర్వే దోహదం

**కలెక్టర్ పరిశీలిస్తుండగానే మొరాయించిన సర్వర్**

**చాగంటి వారి పాలెం లో సర్వేలు పరిశీలించిన కలెక్టర్ అరుణ్ బాబు**



**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :**

పీ-4 విధానంపై ( పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్ట్నర్ షిప్) సర్వేను పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు అన్నారు. ప్రణాళికాబద్ధంగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. మంగళవారం ముప్పాళ్ళ మండ లంలో పర్యటించారు. ముందుగా చాగంటి వారిపాలెం లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న పి4 సర్వే ప్రక్రియను స్వయంగా ఇంటికి వెళ్లి పరిశీలించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం చాగంటి వారి పాలెం లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేస్తున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పెట్రోల్ బంక్ ఎదురుగా రైతు పరాలం తీసిన నీటి కుంటలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన హామీ కూలీలతో మాట్లాడుతూ ఎంతకాలంగా పనులు చేస్తున్నారు, ఉపాధి హామీ నిధులు సకాలంలో అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. మొక్కజొన్న పంటను పరిశీలించారు. పెట్టుబడి ఎంత అవుతుంది, దిగుబడి ఎంత వస్తుందని రైతులను ఆరా తీశారు.

**కలెక్టర్ పరిశీలిస్తుండగానే లాగౌట్ అయిన సర్వర్.**

18 అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అప్లోడ్ చేయాల్సిన పి4 సర్వే సచివాలయ సిబ్బందికి సమస్యగా మారింది.. కలెక్టర్ పరిశీలిస్తుండగా ఒక కుటుంబంలో సర్వే నిర్వహించారు. అదే సమయంలో సర్వర్ ప్రాబ్లంతో లాగౌట్ అయింది. ఇలా జరిగితే మళ్లీ మొదటి నుంచి సమాచారం పూర్తి చేయాల్సి ఉందని కలెక్టర్ కు వారు వివరించారు. సర్వర్ సమస్య వలన సమయం వృధా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి భవాని శంకర్, డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మీ ప్రసాద్, ఈ ఓ పి ఆర్ డి రూపవతి, పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వైయస్సార్సీపి ఆధ్వర్యంలో

# నేడు యువత పోరు

## డా. చింతలపూడి అశోక్ కుమార్



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : వైయస్సార్సీపి ఆధ్వర్యంలో యువత పోరు. విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ చంద్రబాబు సర్కారుపై నిరసనగలం. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగులతో కలసి అన్ని కలెక్టర్ కార్యాలయా లకు.. కలెక్టర్లకు డిమాండ్లతో వినతి పత్రం అందజేస్తున్నట్లు, త్రైమాసికాలుగా ఫీజు రియంబర్స్ మెంట్, వసతి దీవెన పేరుతో ఇవ్వాల్సిన రూ. 4,600 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నిరుద్యోగ యువతకు నెలకు రూ. మూడు వేల రూపాయలు మృతి ఇవ్వాలని, కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలి. పేద విద్యార్థులకు వైద్య, విద్యను అందుబాటులో ఉంచాలన్నారు.అదేవిధంగా పల్నాడు జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యువత పోరు,కూటమి ప్రభుత్వం రాష్టంలో విద్యార్థలకు చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ బుధవారం నాడు ఉదయం 10 గంటలకు నరసరావుపేట పట్టణంలోనీ వై.యస్.ఆర్.సి.పి జిల్లా కార్యాలయం నుంచి 'యువత పోరు' ర్యాలీగా కలెక్టర్ కార్యాలయంకు చేరుకొని జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేయు కార్యక్రమం జరుగుతుందని, అనంతరం యువత పోరులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుతున్నట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలపూడి అశోక్ కుమార్ మీడియాకు ఒక ప్రకటనలో తెలిపారు..

# నకరికల్లు మండలంలో పొలం పిలుస్తుంది

**నకరికల్లు మేజర్ న్యూస్**

నకరికల్లు మరియు శివపురం తండా గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి కే. దేవదాస్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి పొలాలు పాలు పోసుకునే దశలో ఉన్నవి. వరిలో చిరుపట్ట దశ నుండి గింజ గట్టి పడేంత వరకు రెండు అంగుళాల మందం నీరు ఎప్పుడూ నిల్వ ఉండేటట్లుగా చూడవలసిందిగా రైతులకు తెలియపరిచారు. పొలం గట్లు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని లేనియెడల పాము పొడ తెగులు గాని, అగ్గి తెగులు గాని వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, రైతులు,గ్రామ వ్యవసాయ సహాయకులు వై, ప్రభాకర్, వెటర్నరీ అసిస్టెంట్ సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.



# ఉప జిల్లా స్థాయి “మాతృ శిశు మరణాల”పై సమీక్ష




**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** మంగళవారం పల్నాడు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి చాంబర్లో డాక్టర్ బి రవి అధ్యక్షతన సబ్ డిస్టిక్ లెవెల్ మాతృ మరియు శిశు మరణాలపై సమీక్ష సమావేశం జరిగింది. మీటింగ్ నందు సిరిగిరిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు ఆరెపల్లి ముప్పాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో జరిగిన రెండు మాతృ మరణములు, రామిరెడ్డిపేట యూ పి హెచ్ సి ,సత్తెనపల్లి కో–లొకేటెడ్ పిహెచ్సి వినుకొండ కో–లొకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలలో జరిగిన మూడు శిశుమరణాల పై సమీక్ష సమావేశం నిర్వహించి ఈ మాతృ, శిశు మరణాలను సంభవించడానికి గల కారణాలను సంబంధిత హాస్పటల్ నుండి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సంబంధిత వైద్యాధికారులు మరియు కాన్పులు నిర్వహించిన ప్రైవేటు వైద్యశాల నుండి హాజరైన గైనకాలజిస్ట్ , అనస్తిష్టు , చిన్నపిల్లల వైద్యులను. విచారించి మరణాలకు దారి తీసిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఈ విధమైన మాతృ మరియు శిశు మరణాలు జరగరాదని సూచించారు. గర్భిణీ స్త్రీలందరిని తగు విధముగా పోషకాహారం తీసుకునే విధంగా తగిన సమయానికి అన్ని గర్భిణీ పరీక్షలు అనగా హిమోగ్లోవిన శాతం మరియు గర్భస్థ శిశువు యొక్క కదలికలను అన్నింటిని తెలుసుకునుటకు గాను ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా చేయు “ అల్ట్రా సోనోగ్రఫీ “ మరియు “టిఫ” పరీక్షలను చేయించుకునే విధంగా గర్భిణీ స్త్రీలను ప్రోత్సహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ పద్మావతి, డాక్టర్ గీతాంజలి, డాక్టర్ మంత్రు నాయక్, డాక్టర్ లక్ష్మణరావు, సిడిపివో మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆషాలలు, తల్లిదండ్రులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాథమిక విధుల దినోత్సవాన్ని అన్ని పాఠశాలల్లో నిర్వహించాలి

## ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రాథమిక విధుల దినోత్సవాన్నితప్పనిసరిగా ప్రతి పాఠశాలలో నిర్వహించాలని అదే విధంగా నాడు – నేడు పేరుతో నిధులు దుర్వినియోగం వలన గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో 31 స్కూల్లలో నిరుపయోగంగా ఉన్న ఆర్.ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జీవో 117 రద్దు పై జరిగిన చర్చలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రసంగించి, జనవరి 6వ తేది ప్రాథమిక విధుల దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కోరారు.మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ... ప్రాథమిక విధుల దినోత్సవ విషయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి చేసిన సూచన చాలా విలువైనది, దానిని పరిగణంలోకి తీసుకుంటామన్న మంత్రి నారా లోకేష్ హామినిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకొని వచ్చింది. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు పదవి బాధ్యతలు స్వీకరించిన వెంటనే పదవ తరగతి విద్యార్థులు



మెరుగైన ఫలితాలు సాధించేలాగా కృషి చేయడం అలాగే మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ తో ఒక బాధ్యతయుతమైన కార్యక్రమం చేపట్టటం హర్షనీయం. జీవో 117 రద్దుతో ఉపాధ్యాయులకు ఊరట చేకూర్చటం స్వాగతించదగ్గ విషయం. విద్యార్థులకు సన్నబియ్యంతో మధ్యాహ్న భోజన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్న నారా లోకేష్ బాబు గారికి విద్యార్థులు తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అమ్మ ఒడిలో 40 లక్షల మంది విద్యార్థులను మోసం చేసింది, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల వలన రెండు లక్షల మంది విద్యార్థులు, గత ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడం వలన, కాలేజీలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం, భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తే ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే 780 కోట్లు చెల్లించటానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేశారు. గత ప్రభుత్వంలో నాడు నేడు పేరుతో దోపిడికి పాల్పడ్డారు. నేను ప్రాతినిధ్యం వహించే గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లో దాదాపు 31 స్కూల్ ఉన్నాయి. అందులో ఆర్.ఓ వాటర్ ప్లాంట్ లు కొనుగులు చేసి, గత ప్రభుత్వం నిరుపయోగంగా పక్కనపడేసింది. అయితే స్వచ్ఛంద సంస్థలు దాతల ద్వారా 2 వాటర్ ప్లాంట్లను ఇన్స్టాలేషన్ చేపించి వాడుకలోకి తీసుకొని వచ్చాము. 29 వాటర్ ప్లాంట్ ల ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించాలని కోరుతున్నాను. భారత రాజ్యాంగం పట్ల పిల్లలకు అర్థమయ్యే విధంగా ప్రచురిస్తామని నారా లోకేష్ తెలపటం హర్షదాయకం. మన ప్రాథమిక విధులు నిర్లక్ష్యం చేస్తున్నాము.1976 లో స్వరణ్ సింగ్ కమిటీ 42వ సవరణ ద్వారా భారత రాజ్యాంగంలో పది ప్రాథమిక విధులను ఆర్టికల్ 51ఏలో చేర్చారు. ప్రాథమిక విధుల పట్ల అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఈ ఆవశ్యకతను గుర్తించి జనవరి 6వ తేదీన ప్రాథమిక విధుల దినోత్సవాన్ని తప్పనిసరిగా ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కోరుతున్నట్లు ఎమ్మెల్యే గళ్ళ మాధవి తెలిపారు.

## కోడ్ ముగిసినా.. తొలగని ముసుగులు

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసినప్పటికీ, పట్టణంలో ఆయా పార్టీల నాయకులు విగ్రహాలకు మాత్రం ముసుగులు తొలగలేదు. దీనిపై స్థానికులు పలు విధాలుగా చర్చించుకుంటున్నారు. దీనిపై తెలుగుదేశం పార్టీ నాయకులు దివ్వెల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనలను అధికారులు తుంగలో తొక్కారని, కోడ్ ఎత్తి వేసినాక కూడా ఎందుకు ముసుగులు తొలగించలేదన్నారు. ఇది బాధ్యతారాహిత్యం కాదా? అని ప్రశ్నించారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ స్పందించి ముసుగులు తొలగించాలని కోరారు. కోడ్ ముగిసి రోజులు గడుస్తున్న ముసుగులు తొలగించే విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు తీరుపై స్థానికులు మండిపడుతున్నారు.



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో
సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం “నేటి దినపత్రిక సూర్య” చేపట్టింది,
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో
“నేటి దినపత్రిక సూర్య” అక్షర సైనికులను మరి కొంత మందిని
నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో
ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను.
ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి
ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం,
5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను,
8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్,
11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి,
13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు ( చిన కొండయ్య )
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466
ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

“నేటి దినపత్రి సూర్య” ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు
జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు
సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు,
ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి
ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు.
సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును.
మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు ( చిన కొండయ్య ) – బ్యూరో ఇన్‌చార్జి. ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి – సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి – సెల్ : 9030880455
జి.హిరన్మాయి(కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి, జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్ – సెల్ : 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి – సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి – సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్ – సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు – సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి – సెల్ : 9381968453
వి.లూథర్ – నరసరావుపేట రిపోర్టర్ – సెల్ : 7799382078
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ – సెల్ : 9392231959
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ – సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ – సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ – సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు – సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ – సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ – సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ – సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ – సెల్ : 9849134987
బి.గురవయ్య – వినుకొండ క్రైం రిపోర్టర్ – సెల్ : 9908340426
వి.లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్ – సెల్ : 8500079075
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ – సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ – సెల్ : 9912818723
పి.మణికంఠ – మాచర్లటౌన్ రిపోర్టర్ – సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ – మాచర్ల క్రైం రిపోర్టర్ – సెల్ : 9989124898
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ – సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్ – సెల్ : 8309237441
రమేష్ – క్రోసూరు రిపోర్టర్ – సెల్ : 9493148828
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్ – సెల్ : 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ – సెల్ : 98489 26300
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ – సెల్ : 8125125239
నాగరాజు – మంగళగిరి టౌన్ రిపోర్టర్ – సెల్ : 9032258913
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ – సెల్ : 7075942600
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ – సెల్ : 8019199991
“నేటి దినపత్రిక సూర్య” ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.